వరంగల్, నవంబరు 2: జిల్లా వ్యాప్తంగా కొత్తగా మద్యం షాపులు వచ్చిన వారు నిర్వహణ భారమవుతుందని, ఇతరత్రా కారణాలతో ముందస్తుగా పాత లిక్కర్ వ్యాపారులకు కట్టబెడుతున్నారు. పాత మద్యం వ్యాపారులకే కొత్తగా డీల్ కుదుర్చుకొని డబ్బులు తీసుకొని తమకు దక్కిన లైసెన్స్‌లను అప్పగిస్తున్నారు. ఈ క్రమంలో వారికి వచ్చిన మద్యం దుకాణాలను ఇతరులకు అప్పగించి రూ.3లక్షల దరఖాస్తు ఫీజుతో పాటు రూ.50 లక్షల నుంచి రూ.1.25కోట్ల వరకు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త మద్యం పాలసీ ప్రకారం జిల్లాలోని 71 వైన్స్‌షాప్‌లకు దరఖాస్తులు ఆహ్వానించి లక్కీడ్రా ద్వారా ఎంపిక చేశారు. 2023-25కు గాను వైన్స్ షాపుల గడువు నవంబరు 31 వరకు ఉంది. డిసెంబరు 1 నుంచి కొత్త వైన్స్ షాపులు ప్రారంభమవుతాయి. డిసెంబరు ఒకటో తేదీ నుంచి షాపులను లైసెన్స్ పొందినవారు ప్రారంభించాల్సి ఉంటుంది. అయితే కొత్త మద్యం దుకాణాల్లో అమ్మకాలు జరిపేందుకు సుమారు నెల సమయం ఉండడంతో నూతనంగా లైసెన్స్‌లు పొందిన వారు వాటిని అమ్మకానికి పెడుతున్నారు. ఈ లైసెన్స్ పరిధిలోనే పలు స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న దృష్ట్యా ఖచ్చితంగా తాము లాభపడతామని ఊహిస్తున్న కొందరు మద్యం వ్యాపారులు లైసెన్స్ హక్కుదారులను మచ్చిక చేసుకుంటున్నారు. భారీ మొత్తంలో డబ్బు ఆఫర్లు ఇస్తున్నారు. దీంతో జిల్లాలో 71 వైన్స్‌లలో ఇప్పటి వరకు సుమారు 30వరకు లైసెన్స్ హక్కుదారులకు, మద్యం వ్యాపారుల మధ్య ఒప్పందాలు కుదిరినట్లు తెలుస్తోంది.




ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

వరంగల్

మంగళవారం 4-11-2025 పేజీలు : 10




# మద్యం వ్యాపారులకు సిండికేట్ల గాలం

- చేతులు మారుతున్న వైన్ షాపులు - లక్కీడ్రాలో దక్కించుకున్న వారికి భారీ మొత్తంలో ఆఫర్ - రూ. 50 లక్షల నుంచి రూ. 1.25 కోట్ల వరకు డిమాండ్

# మత్తడి ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం..

- అందుకు తగ్గ ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి శివ నగర్, చిన్న వడ్డేపల్లి, రామన్న పేట ప్రాంతాల్లో పరిశీలన

వరంగల్ సిటీ, నవంబర్ 03(ప్రజాజ్యోతి): చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో గల మత్తడి ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ పరిధి లోని శివ నగర్, పల్లవి హాస్పిటల్ ప్రాంతం, చిన్న వడ్డేపల్లి చెరువు, రామన్న పేట గాంధీ బొమ్మ ప్రాంతంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు.

మిగతా 8లో...





# కొడకండ్ల, పాలకుర్తి మండలంలో కలెక్టర్ పర్యటన

- దెబ్బతిన్న ప్రతి పంటను సర్వే చేయాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మిగతా 6లో...

# ఆర్టీఐ పేరుతో వేధింపులు వద్దు

**ప్రైవేట్ పాఠశాలలు ఆర్.టి.ఐ పరిధిలోకి రావు**

**హెచ్చుప్స ప్రతినిధులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, సబర్మతి సురేష్ విజ్ఞప్తి**

**భీమదేవరపల్లి / వేలేరు నవంబర్ 3 (ప్రజాజ్యోతి) :** ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి పలువురు పౌరులు దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తులు, అప్పీలు నేపథ్యంలో ట్రస్మా నేతృత్వంలో హనుమకొండ జిల్లా అన్ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్, భీమదేవరపల్లి వేలేర్ మండలాల ప్రతినిధులు



ఆ మండల విద్యాధికారికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ట్రస్మ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, హెచ్చుప్స సబర్మతి సురేష్ మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలు లాభాపేక్ష లేకుండా నిర్వహించ బడుతున్నాయని, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని ప్రతినిధులు వివరించారు. ఉత్తమ సౌకర్యాలు, మౌలిక వసతులు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తున్నామని, ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని అర్హతలు నెరవేర్చుతున్నామని తెలిపారు. ఇప్పటికే విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల వివరాలు, ఫీజు వివరాలు, యూడైస్ డేటా ఎంట్రీ తదితర సమాచారం ప్రభుత్వానికి సమర్పించినట్లు అసోసియేషన్ పేర్కొంది. పాఠశాలలకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని అధికారులు కోరినప్పుడల్లా అందిస్తున్నామని వెల్లడించింది. అదేవిధంగా, 03.11.2021 తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డబ్ల్యు పి నెంబర్ %చీశీ%.25772/2014లో ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు ఆర్.టి.ఐ చట్ట పరిధిలోకి రావని స్పష్టం చేసినట్లు గుర్తు చేసింది. ఆ తీర్పు ప్రతిని కూడా అధికారులు పరిశీలనార్థం జత చేయడంతో పాటు, ఆర్టీఐపైన అనవసర ఒత్తిడి తగదని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో దస్తరి ఉమామహేశ్వర్, కొండబత్తిని రాజేశం, అచ్చ అశోక్, సత్య భూషణ్, శ్రీనివాస్, స్వరూప పాల్గొన్నారు.

# మహిళా దొంగల ముఠా అరెస్ట్

**పరకాల, నవంబర్ 03,(ప్రజా జ్యోతి):**పరకాల పట్టణానికి చెందిన రవ్వ కావ్య హనుమకొండకు వెళ్ళటానికి ఆదివారం పరకాల బస్ స్టాండ్ వద్దకు వచ్చి బస్ కోసం ఎదురు చూస్తుండగా గుర్తుతెలియని దొంగలు ఆమె బాగ్ లోని పర్సు మొబైల్ ఫోను దొంగలించి నట్లు తెలుసుకొని సోమవారం పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పరకాల పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగ ఐదుగురు వ్యక్తులు పట్నాల పూలమ్మ , కుంబ నాగమణి, యారసాని నాగమల్లి, యురుయుల సాయి కుమారి, యారసాని దేవి కనిపించడంతో




వారిని పట్టుకుని విచారించగా వారు దొంగతనాల కోసం ముఠాగా ఏర్పడి ముందస్తు ప్రణాళికతో పరకాలలోకి వచ్చినట్లు పోలీసులు భావిస్తున్నారు. వారి వద్ద నుండి 4560/- రూపాయలను, ఒక రెడ్మీ మొబైలు ఫోన్ ను జప్తు చేసినట్లు పరకాల సిఐ వి .క్రాంతికుమార్ తెలిపారు. వారిపై గతంలో కూడా కైకలూరు, దేందు లూరు, చల్లపల్లి, భద్రాచలం టౌన్, అశ్వారావ్ పేట, గూడూరు టౌన్, నూజివీడు, విజయనగరం, సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లలో కేసులు కూడా ఉన్నాయని వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని పేర్కొన్నారు.

# భద్రకాళి దేవస్థానంలోకార్తీక దీపోత్సవం

**భద్రేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన**

**హనుమకొండ 03 నవంబర్ (ప్రజాజ్యోతి):** భద్రకాళి దేవస్థానంలో శ్రీయుత ప్రిన్సిపాల్ సెక్రెటరీ, దేవాదాయ శాఖ మంత్రి, కమీషనర్, దేవాదాయ శాఖ ఆదేశముల మేరకు దేవాలయములో కార్తీక దీపోత్సవం నిర్వహించారు. భద్రేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. అందులో భాగంగా సాంస్కృతిక కార్య క్రమములలో భాగంగా కూచిపూడి



నృత్యం మరియు కర్ణాటక సంగీతం ఏర్పాటు చేయబడ్డాయి. అనంతరం దేవాలయమును సందర్శించిన నారీమణులకు వాయినములు అందచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మరియు శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవ ట్రస్ట్ వాళ్ళు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లి మండలంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చైర్మన్ సుకినే సంతాజీ, వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి**

**భీమదేవరపల్లి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి) :** భీమదేవరపల్లి మండలంలోని భీమదేవరపల్లి, కొత్తకొండ, వంగర, మాణిక్యాపూర్ గ్రామాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ, వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంతాజి మాట్లాడుతూ, రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, సకాలంలో వడ్లు కొనుగోలు చేసి రైతులకు న్యాయమైన ధర అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి మాట్లాడుతూ, ఐకెపి కేంద్రాలు రైతులకు మోసపూరిత వ్యాపారుల నుండి రక్షణ కల్పించడానికి, మహిళా సంఘాల ద్వారా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు నిర్వహించేందుకు కీలక భూమిక వహిస్తాయని అని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# పి.వి. రంగారావు గురుకులలో విద్యార్థి ఆత్మహత్య ఘటనపై కన్వర్జెన్స్ సమావేశం

**భీమదేవరపల్లి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి) :** పి.వి. రంగారావు గురుకుల విద్యాసంస్థలో జరిగిన విద్యార్థి ఆత్మహత్య సంఘటన నేపథ్యంలో వివిధ శాఖల సమన్వయంతో కన్వర్జెన్స్ సమావేశం సోమవారం నిర్వహించారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నివారణ, కౌన్సెలింగ్ అవసరంపై చర్చలు జరిగాయి. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో పెరుగుతున్న విద్యా ఒత్తిడి, ఒంటరితనం, భావోద్వేగ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. పాఠశాలల్లో కనీసం నెలకు ఒకసారి మానసిక ఆరోగ్య అవగాహన సెషన్లు, విద్యార్థులు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్, అవసరమైన చోట సైకియాట్రిక్ సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా విద్యార్థులకు సురక్షితమైన, ఒత్తిడి రహిత విద్యా వాతావరణం



కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ అప్పయ్య, మండల విద్యాధికారిణి సునీత, ఎస్.ఐ దివ్య, సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్, ఎన్జిఓ డైరెక్టర్ డాక్టర్ ఆచార్య, డాక్టర్ రహ్మాన్, డాక్టర్ రూబీనా తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకు విద్యార్థుల అంకితభావం

**ఏకేవీఆర్ జూనియర్ డిగ్రీ కళాశాలల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల ముందడుగు**

**భీమదేవరపల్లి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కొత్తకొండ, చంటయ్యపల్లి, భీమదేవరపల్లి గ్రామాల్లో ఏకేవీఆర్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన అతిథిగా పాల్గొన్న డా. బిక్షపతి మాట్లాడుతూ, చదువుతో పాటు యువత సామాజిక సేవలో ముందుండాల్సిన అవసరాన్ని వివరించారు. ఎన్ఎస్ఎస్ వంటి వేదికలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సేవాభావం, క్రమశిక్షణ పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి యువత తమ సేవలను



అందించాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ అంటే నేషనల్ సర్వీస్ స్కీమ్ మాత్రమే కాకుండా, నేషన్, సోషియల్, సెల్ఫ్ డెవలప్మెంట్ అనే మూడు విలువలను బలపరిచే సమగ్ర కార్యక్రమమని పేర్కొన్నారు. యువతలో మొబైల్, సోషల్ మీడియా వ్యసనం పెరిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో విద్య, వ్యక్తిత్వ వికాసం దెబ్బతింటోందని, రోజూ కొంత సమయాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు గుంటి ఓదెలు, శ్రీధర్ల భారతి పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల పర్యటన

**హన్మకొండ,నవంబర్-3 (ప్రజాజ్యోతి):** ఈరోజు డిడబ్ల్యో జయంతి ఆధ్వర్యంలో సీడీపీవో విశ్వాజ, సూపర్వైజర్తో కలిసి గుండ్లసింగారం ఇందిరమ్మ కాలనీ పరిసరాల్లోని వరద ప్రభావిత ప్రాంతాలను ఇంటింటి పర్యటించారు. ఈ సందర్భంలో భాగంగా బడి బయట ఉన్న బాలబాలికలను గుర్తించి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారిని బాల సంరక్షణ సంస్థల్లో చేర్పించేందుకు కౌన్సెలింగ్ నిర్వహించారు. తదుపరి ఈ ప్రాంతంలో బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించాలనే ఆదేశాలు జారీ చేశారు.



అనంతరం గుండ్లసింగారం%–%1, గుండ్లసింగారం%–%2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న ప్రీ స్కూల్ కార్యక్రమాలు, చిన్నారులకు అందజేస్తున్న అనుబంధ పోషకాహార పంపిణీని పరిశీలించారు.అలాగే అంగన్వాడి సిబ్బంది వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఇంజనీరింగ్ వైఫల్యం: గోస పడుతున్న రైతులు

## అధికారుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరుగుతున్న అన్నదాతలు





**నెక్కొండ నవంబర్ 3 (ప్రజా జ్యోతి):**
నెక్కొండ మండలం గుండ్రపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సమస్య శాశ్వత పరిష్కారం లేక, స్థానిక రైతుల జీవితాలను దుర్భరం చేస్తోంది. సాంకేతిక లోపాలతో నిర్మించిన ఈ బ్రిడ్జి కింద ఎప్పుడూ నీరు నిలిచి ఉండటంతో వ్యవసాయ పనులు పూర్తిగా స్తంభించాయి. ఇది కేవలం ట్రాఫిక్ సమస్య కాదు, రైతుల ఉపాధిని దెబ్బతీస్తున్న ఇంజనీరింగ్, కాంట్రాక్టర్ వైఫల్యమని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. **ఈ సమస్యపై నలుగురు రైతుల ఆవేదన వారి మాటల్లోనే:** రమణారెడ్డి రైతు "మాకు పొలం బ్రిడ్జి పక్కనే ఉన్నా, నీళ్ల వల్ల 10 కిలోమీటర్లు చుట్టూ తిరిగి పోవాల్సి వస్తోంది. సమయంతో పాటు, డీజిల్ ఖర్చు రెట్టింపై అప్పుల పాలవుతున్నాం. కాంట్రాక్టర్ ఫెయిల్యూర్ వల్ల మేమెందుకు నష్టపోవాలి?"

**శ్రీధర్ రైతు** : "నీటిని బయటికి తోడడానికి వేసిన మోటార్ కూడా నడపడం లేరు.ఒక్క మోటార్ కాదు ఎక్కువ మోటార్లు పెట్టాలి. లక్షలు పెట్టి బ్రిడ్జి కట్టినప్పుడు, డ్రైనేజీ వ్యవస్థ ఎందుకు సరిగ్గా వేయలేదు? ఇది ఇంజనీర్ల వైఫల్యం కాక మరేమిటి? అధికారులు వచ్చి చూసి పోవడం తప్ప ఏమీ చేయట్లేదు."

**బైరు ఎల్లయ్య (రైతు):** "నా కళ్లెదుటే నా ఎద్దు నిలిచిన నీటిని దాటలేక, కుప్పకూలి మృతి చెందింది! ఈ నష్టానికి ఎవరు బాధ్యులు? నా ఎద్దు ప్రాణాన్ని కూడా కాపాడలేని ఈ బ్రిడ్జి మాకెందుకు? దీనికి అధికారులు జవాబు చెప్పాలి."

**రామారావు రైతు (బిజెపి నాయకులు):** పంట చేతికొచ్చే సమయానికి కూడా పొలంలోకి వెళ్లలేని పరిస్థితి. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మాకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. తక్షణమే రైల్వే ఉన్నతాధికారులు మరియు స్థానిక ప్రభుత్వం స్పందించి, శాశ్వత పరిష్కారం చూపాలి. లేకపోతే, మేం అందరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం.

**తక్షణ పరిష్కారం కోరుతున్న రైతులు:** నిలిచిన నీరు రైతుల జీవితాలను, జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీస్తోంది. బైరు ఎల్లయ్యకు చెందిన ఎద్దు మృతి ఘటన, ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉందో చెప్పడానికి నిదర్శనం. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాల్సిన అధికారులు, కాంట్రాక్టర్ల నాసిరకం పనిని ఎందుకు ప్రశ్నించడం లేదని రైతులు నిలదీస్తున్నారు.

**గుండ్రపల్లి రైతులు డిమాండ్ చేస్తున్నది ఒక్కటే:** నాణ్యతలేని పనికి బాధ్యులను గుర్తించి, తక్షణమే శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఈ సమస్యపై ప్రభుత్వ, రైల్వే ఉన్నతాధికారుల జోక్యం అత్యవసరం.

# రైతులకు ఎకరానికి ?30,000 నష్టపరిహారం ఇవ్వాలి

**భీమదేవరపల్లి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి) :**
మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో, ప్రభుత్వం ప్రకటించిన ఎకరానికి ?10,000 పరిహారం సరిపోదని, కనీసం ?30,000 చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు. రైతు ఒక ఎకరం పంటపై విత్తనం, ఎరువు, నీటి, కూలీ ఖర్చులతో ?30,000కు పైగా పెట్టుబడి పెడుతుంటే,



నష్టపరిహారం మాత్రం నామమాత్రంగానే అందుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,515 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రభుత్వం అంచనా వేసిందని పేర్కొన్నారు. తడిసిపోయి మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలను శాశ్వతంగా అభివృద్ధి చేయాలని కోరారు.

# వరద నష్టంపై కాలనీల్లో పూర్తయిన సర్వే

## ముంపు కాలనీలో వివరాలను నమోదు చేసిన సర్వే బృందాలు

**హనుమకొండ 03 నవంబర్ (ప్రజా జ్యోతి):**
హనుమకొండ మొంథా తుఫాన్ తో బారీ వర్షాలతో హనుమకొండ లోని పలు కాలనీలు ముంపునకు గురికాగా నష్టం వివరాల నమోదుకు చేపట్టిన సర్వే మూడో రోజు సోమవారం కొనసాగింది. సోమవారం ఉదయం నుండి హనుమకొండ, కాజీపేట పరిధిలోని వరద ముంపునకు లోనైన పలు కాలనీల్లో సర్వే బృందాలు ఇంటింటా వివరాలు నమోదు చేశారు. వరద కారణంగా పాక్షికంగా, పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వివరాలతో పాటు ఇళ్లలోకి వరద నీరు చేరి ఇంట్లోని వస్తువులు, వాహనాలకు కలిగిన నష్టం వివరాలను బాధిత కుటుంబాల నుండి అడిగి సర్వే బృందాలు ఆన్లైన్ యాప్ లో వివరాలను నమోదు చేశారు. సర్వేలో భాగంగా బాధితులకు జరిగిన నష్టానికి సంబంధించిన ఫోటోలను ఆన్లైన్ లో అప్లోడ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన ఆస్తి, ప్రాణ, పంట నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వానికి



నివేదించేందుకు సర్వే బృందాలు కాలనీల్లో వివరాలు నమోదు చేశారు..గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీ, బట్టుపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, కాకతీయ కాలనీ ఫేజ్-1, ఫేజ్-2 కాలనీలు , రాయపుర, కాపు వాడ, గోకుల్ నగర్, దీన్ దయాల్ నగర్, వీవర్ కాలనీ, కాజీపేట పరిధిలోని నాగేంద్రనగర్ కాలనీ, భగత్ సింగ్ నగర్ కాలనీ, అష్జల్ నగర్, ఇతర కాలనీల్లో వరద ముంపు కారణంగా జరిగిన నష్టం పై సర్వే బృందాలు వివరాలు నమోదు చేశారు. వరదలతో జరిగిన నష్టం పై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయడం ద్వారా బాధిత కుటుంబాలకు పరిహారం మంజూరు కానుంది. సోమవారం సాయంత్రం సర్వే పూర్తయింది. సర్వే ను ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్, కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు భావ్ సింగ్, రవీందర్ రెడ్డి పర్యవేక్షించారు.

# లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

## ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొన్నం అనూప్ గౌడ్

**ఎల్కతుర్తి నవంబర్ 03 (ప్రజా జ్యోతి):**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో



ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇళ్లలో గృహప్రవేశం జరిగింది. గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ పొన్నం అనూప్ గౌడ్, రావడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సింగవేన మానస మాట్లాడుతూ, తనకు ఇందిరమ్మ ఇల్లు రావడం సంతోషంగా ఉందని తన సొంత ఇంటి కళ నెర వేరినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులకు గ్రామ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ,మండ.సుమన్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ బచ్చు,బాపురావు,దాట్ల, ప్రవీణ్, మొలుగురి భాస్కర్,కుర్ర చంద్ర ప్రకాష్, పోలాటి తిరుమల్ రావు,భాష బోయిన సంతోష్, ఉట్కూరి ప్రణీత్ గౌడ్, పెంకచికల్ పేట్,గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్, జగన్నాథపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు, ముష్కే,శ్రీనివాస్,శేఖర్ గౌడ్, రఘురాం గౌడ్, రాంభూపాల్ రెడ్డి,చల్లూరి వేణు, ఇరువాల సాంబయ్య,పుల్లింటి, సంపత్,గడలా,అజయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేయిస్తంభాల రుద్రునికి లక్ష తులసీదళార్చన

**హనుమకొండ 03 నవంబర్ (ప్రజాజ్యోతి):** వేయి స్తంభాల దేవాలయంలో



భక్తులకు బాధలు తొలగి పోవాలని రుద్రునికి లక్ష తులసీదళార్చన రుద్రేశ్వర స్వామి సన్నిధిలో కార్తీకమాసం రెండవ సోమవారమును పురస్కరించుకొని ఉదయము 4: 30 నిమిషాలకు సుప్రభాత సేవ ఉత్తిష్ట గణపతికి నవరసాభిషేకము రుద్రేశ్వర స్వామికి అఘోర పాశుపత ఏకాదశ రుద్రాభిషేకం 250 మంది పుణ్య దంపతులచే నమక చమకాదులతో రుద్ర అధ్యాయంతో భక్తుల గోత్రనామాలతో సామూహిక రుద్రాభిషేకములు నిర్వహించి దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి అందించిన లక్ష తులసీదళాలతో లక్ష తులసి నామార్చన మహాలక్ష్మి ప్రీతికరంగా మహాలక్ష్మి నామాలతో శాస్త్రాన్ని అనుసరించి వందలాది మంది మహా భక్తురాలు ఏకకంఠంతో తులసీదేవి నామస్మరణ చేస్తూ ఆరుద్రేశ్వరునికి తులసీదళార్చన నిర్వహించుకున్నారు శివప్రీతికరమైన సోమవారం రోజున లోక శుభంకరి అయిన మనలోనే అలసత్వాన్ని పోగొట్టి సమర్ధతతో కార్యశక్తిని ప్రసాదించే తల్లి తులసీమాత ప్రతినిత్యం మానవజన్మ ఎత్తిన మానవుడు తులసీమాతను లక్ష్మీ మాతగా అర్చిస్తే చాలా పుణ్యాల రాశి మన సొంతం అవుతుంది పాపాలు ప్రక్షాళన అవుతాయి సంపదల తల్లి మాత్రమే కాదు ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఇచ్చే తల్లి ఆమె ఏ దారిద్రం అయినా ఆటంకమైన పటాపంచలు అలాంటి నిత్య కళ్యాణి విష్ణువు వక్షస్థలంలో ఉంచుకొని లోకాలను నడిపించాడు ఆ తల్లి కొలిచిన వారికి కొలిచినంత ఫలం కళకళలాడుతున్న గడప లాంటి నే కాదు కల్మషం లేని హృదయాలలో తులసి మాత కొలువై ఉంటుంది భక్తులకు దారిద్య ఆరోగ్య సమస్యలు పోయి సుఖమైన జీవితంలో ఉండాలని ఆరుద్రేశ్వరునికి ఈ తులసీదళార్చన నిర్వహించడం జరిగింది నీరాజనం మంత్రపుష్పం అనంతరం దేవాలయమును దర్శించిన వేలాది మంది భక్తులకు ప్రసాద పంపిణీ చేయడం జరిగింది. సాయంకాల సమయంలో దేవాలయ శాఖ పక్షాన దీపాలు వెలిగించుకునే మహిళా భక్తులకు దీపపు సామాగ్రి అందజేయడం జరిగింది. సాయంకాల సమయాన ఆలయ నాట్యమండపంలో గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన భజన కళాకారులు సంగీత పరంగా భజన కార్యక్రమాలు నిర్వహించారు చతుర్వేద పారాయణం నిర్వర్తించడం జరిగింది. ఈరోజు వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ ఆలయ వేద పండితులు గంగు మణికంఠ శర్మ పెండ్యాల సందీప్ శర్మ ప్రణవ్ నిర్వహించారు ఇంకా ఆలయ సిబ్బంది ఎం మధుకర్ రామకృష్ణ భక్తులకు సేవలు అందించారు అని ఆలయ కార్య నిర్వహణ అధికారి డి అనిల్ కుమార్ తెలియచేశారు.


## బిసి,ఎస్సి,ఎస్టీ,జెఎసి ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం

**టేకుమట్ల నవంబర్ 3 ప్రజాజ్యోతి న్యూస్**:సోమవారం రోజున 42% రిజర్వేషన్ సాధన సమితి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని మండలాలల్లో రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా విద్య ఉద్యోగ స్థానిక సంస్థల్లో42% రిజర్వేషన్ బిల్లు 9వ షెడ్యూల్లో చేర్పు మరియు కామారెడ్డి డిక్లరేషన్ అమలు గురించి రిప్రజెంటేషన్ టేకుమట్ల మండలంలో తహసీల్దార్ విజయలక్ష్మి కి అందజేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి బిసి,జెఏసి నేరెళ్లరామకృష్ణగౌడ్,బిసి,ఎస్సి,ఎస్టి,జేఏసీ మండల కోఆర్డినేటర్ దాసరపు భాస్కర్ , ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఆకినపల్లిశ్యామ్మాట్లాడుతూ42%బీసీరిజర్వేషన్సాధనసమితితరఫునరాష్ట్రవ్యాప్తంగాఉద్యమకార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యంగా మా డిమాండ్స్ రాష్ట్రంలోని పిల్ నెంబర్ 3 మరియు 4 ద్వారా మార్చి 2020లో విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది. ఈ బిల్లు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చుడానికి పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలి. ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మనవి చేస్తున్నాం. 2)రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. 3)42% రిజర్వేషన్ లో ఉపవారికరణ సబ్ క్యాటగిరేషన్ చేయాలి అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి. 4) కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన మొదటి సంవత్సరంలో కేటాయించిన 9200 కోట్లలో కేవలం 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలాగే ఉన్నాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం మొత్తం 40 వేల కోట్లు తక్షణమే ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చు చేయాలి మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 5)రాష్ట్రంలోఅన్ని నామినేటెడ్ పోస్టులు కమిషన్లు బోర్డులు మరియు సలహా మండల్లో 90 శాతం ప్రాతినిథ్యం బీసీ ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఇది సామాజిక న్యాయం సమాన అవకాశాలు తగు ప్రాతినిధ్యం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమని మేము గట్టిగా నమ్ముతున్నాం. ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మామిండ్ల ఎల్లస్వామి, విశ్వకర్మ యువజన నాయకులు ఆకోజు దేవేందర్,బందెల శ్రీనివాస్,మేడిపల్లి నరేష్,మాజీ సర్పంచ్ పద్మశాలి నాయకులు రాజేందర్,మండల నాయకులు బండి రాజేంద్రప్రసాద్,బేడ బుడిగజంగా నాయకులు తూర్పాటి రాజు,సమ్మయ్య, శంకర్,మైనారిటీ మండల నాయకులు ఎండి కాజాపాషా, బొడ్డు సదానందం, నిమ్మల స్వామి,టిఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలకటి రాజయ్య,మండల అధ్యక్షులు రేణిగుంట్ల రాము,సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**దేవరుప్పుల నవంబర్ 3, (ప్రజాజ్యోతి)**-ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన దేవరుప్పుల మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రానికి చెందిన చిట్టబోయిన మహంకాళి అనే వ్యక్తి ఉదయం తన వ్యవసాయ పొలానికి వెళ్లి వస్తా అని చెప్పి అంజయ్య అనే రైతుకు చెందిన వ్యవసాయ బావిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మహంకాళి కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాలతో ఈ ఘటన జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.



## చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి

### రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి

### మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ నవంబర్ 03 (ప్రజా జ్యోతి)**: చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ సమీక్షించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను 10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరా దారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్య వేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటి పారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభి యోగాలను పూర్తిగా తొలగించేలా పార దర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్య క్రమానికి రాజకీయాల కతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతి నిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఒక రిజర్వాయర్లు, 70 పెరినియల్ చెరువులు మరియు 635 సీజనల్ చెరువులలో కోటి 93 లక్షల చేప పిల్లల పంపిణీ విడుదల ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలోజిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, సీనియర్ అసిస్టెంట్ రియాజ్ అహ్మద్ ఖాన్ అధికారి పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ పైపు పగిలి వృథాగా పారుతున్న నీరు మురుగునీరు నిలిచి ప్రజల ఆరోగ్యానికి ముప్పు





**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 3**: రేగొండ కేంద్రంలోని రావులపల్లి గ్రామం పరిధిలోని గేట్వాల్స్ సమీపంలో మిషన్ భగీరథ పైప్లైన్ పగిలిపోవడంతో విలువైన తాగునీరు వృథాగా పోతోంది. పగిలిన పైపు వద్ద నీరు చెరువులా నిలిచి మురికిగా మారి దోమల పెరుగుదలకు దారితీస్తోంది. నీటి వృథా మాత్రమే కాకుండా, ఆ ప్రదేశంలో మురుగునీరు కూడా నిలిచిమురికిగామారిపోవడంతోదుర్వాసన వ్యాపిస్తోంది. స్థానికులు పలుమార్లు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. తాగునీటి కొరతతో గ్రామంలోని మూడు బాటల నుండి అంగన్వాడీ కేంద్రం వరకు ప్రజలు ఇబ్బందులు పడుతు ఉంటే పంచాయతీ కార్యదర్శికి,పంచాయతీ కారోబార్ కు,గ్రామపంచాయతీ నీటి సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా కూడా సరియైన స్థానంలో గేట్ వాల్వ్ ఏర్పాటు చేయకపోవడంతో మిషన్ భగీరథనీరురాకప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు ఇంత నీరు వృథా అవుతుండటం విచారకరమని గ్రామస్తులు పేర్కొన్నారు. స్థానికులు చెబుతున్నదాని ప్రకారం, ఈ సమస్య గత కొన్ని రోజులుగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. వర్షాకాలంలో గేట్ వాల్స్ దగ్గర ఈ నిల్వ నీరు దోమల వృద్ధికి కారణమై మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఈ మార్గంలో ప్రయాణించడం కష్టంగా మారిందని వారు పేర్కొన్నారు. తాగునీటి కోసం ఎన్నో గ్రామాలు ఇబ్బందులు పడుతున్న వేళ,ఇంత విలువైన నీరు వృథాగా పోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "మిషన్ భగీరథ లక్ష్యం ప్రతి ఇంటికి నీరు అందించడం. కానీ పైపులు పగిలి నిరు వృథా అవుతుండగా అధికారులు నిర్లక్ష్యం వహించడం బాధాకరం" అని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామస్థులు సంబంధిత శాఖ అధికారులు తక్షణమే పైపు మరమ్మత్తు చేసి,నిలిచిన నీటిని తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు అధికారులు తక్షణమే పైప్ మరమ్మత్తులు చేసి,మురుగునీరు తొలగించే చర్యలు చేపట్టాలని, అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. "ప్రజల ఆరోగ్యం కాపాడాలంటే ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలి" అని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన



**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 3:** భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు నవంబర్ 4 నుండి 8 వరకు జరగనున్న బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతరకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు నేతృత్వంలో సోమవారం పరిశీలించారు.డీఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండాముందస్తు చర్యలు తీసుకోవాలని,ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు ప్రత్యేకబందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా దొంగతనాలు,చోరీలునివారించేందుకుపహారాలుబలపరచాలని,ం ాత్రివేళల్లో క్రమపద్ధతిలో పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జాతరలో భక్తులకు తాగునీరు, వైద్యసదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లను సమన్వయం చేసుకోవాలని డీఎస్పీ పోలీస్ సిబ్బందికి సూచించారు.పోలీసులు ప్రజల సహకారంతో జాతరను శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఘనపూర్ సర్కిల్ సీఐ కరుణాకర్ రావు, చిట్యాల సర్కిల్ సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐలు రాజేష్,సాయిత్రిలోక్‌నాథ్ రెడ్డి లతో పాటు పోలీసులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతుల నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**- బీజేపీ మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్**



**తరిగొప్పుల నవంబర్ 3 ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై మండల సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలో అర్హులైన ఇండ్లు లేనినిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లకేటాయింపులు పారదర్శకంగా మంజూరు చేయాలని అన్నారు మరియు మొంతా తుఫాన్ ప్రభావం వలన నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అన్నారు ముఖ్యంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి అన్ని హామీలను అమలు చేయాలని అన్నారు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి చత్తా చాటాలని అన్నారు అదేవిధంగా ఈ నెల 6, 7 తేదీలలో కలెక్టర్ ఆఫీస్ ముందు ప్రజా సమస్యలు ముఖ్యంగా రైతు సమస్యలపై భారతీయ జనతా పార్టీ నిరాహార దీక్ష తలపెట్టిన సందర్భంగా మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు యువత పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బండ ప్రసాద్ ,మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామబ్రహ్మచారి, కొన్నెరాజ్ ,మండల ఉపాధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్ , యువ మోర్చా అధ్యక్షులు చిలువేరి వెంకటేష్ ,కలకుంట్ల రాజేందర్, సాగర్ బూత్ అధ్యక్షులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బుగులోని వెంకన్న అభివృద్ధి పనులను పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 3:** రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా పారిశుద్ధ్య పనులను మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను తనిఖీ చేయటానికి గౌరవ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు), శ్రీమతి విజయలక్ష్మి ఈరోజు రావడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో ఎటువంటి పారిశుద్ధ్య లోపములు తలెత్తకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని ఆదేశించడం జరిగింది,జాతర సమయంలో రోడ్లపై దుమ్ములేవకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్లతో నీళ్లు చల్లించాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వెంకటేశ్వర రావు ఎంపీడీవో, రాంప్రసాద రావు ఎంపీఓ,ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు..

## రైతులకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలి: దుంపల సంపత్



**దేవరప్పుల, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):-** దేవరుప్పుల మండల కేంద్రంలో బీజేపీ నేతలు సోమవారం కార్యవర్గ సమావేశాన్ని పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి దుంపల సంపత్ హాజరై మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కారు పాలనా వైఫల్యం కారణంగానే నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడి ప్రజలు నిత్యం సమస్యలతో బాధపడుతున్నారని, అమలు కానీ హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్ళు పంపిణీ చేయాలని, మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకొని బీజేపీ పట్ల సానుకూల దృక్పథంతో ఉండే విధంగా నిరంతరం కృషి చేయాలని, స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ.. ఈనెల 06 జనగామలో నిర్వహించబోయే దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల సీనియర్ నాయకులు కాసాని సత్తయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి పన్నీరు రాజు, యువ నాయకులు అన్వేష్ నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 3 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఏ కే తండా గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు హలవత్ రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, సోమవారం వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి , మనోధైర్యాన్ని కల్పించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చందు లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.

## శీతల పానీయంలో పురుగుల అవశేషాలు





**రాయపర్తి నవంబర్ 3 ప్రజా జ్యోతి:**శీతల పానీయంలో( పల్పి ఆరెంజ్) లో పురుగు అవశేషాలు ఉన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలో పల్పి ఆరెంజ్ (మినిట్ మేడ్) 200 ఎంఎల్ కూల్ డ్రింక్ తీసుకున్నాడు. కూల్ డ్రింక్ త్రాగే సమయంలో బాటిల్లో నల్లటి రంగులో పురుగు వంటి అవశేషాలు ఉన్నట్లు గమనించాడు. ఇదేంటని షాపు యజమానిని అడగగా మాకేం తెలుసు అంటూ దాటి వేసే సమాధానాలు చెప్పినట్లు సంతోష్ తెలిపారు. ప్రతిరోజు చిన్న వయసు పిల్లలు నుండి మొదలు పెద్దల వరకు పాల్పి ఆరెంజ్ కూల్ డ్రింక్స్ తాగుతుంటారని వారు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. సంబంధిత అధికారులు స్పందించి పల్పి ఆరెంజ్ కూల్ డ్రింక్ కంపెనీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## భారీ వర్షాలకు దెబ్బ తిన్న నాలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**వరంగల్ తూర్పు 3 నవంబర్ ప్రజాజ్యోతి:** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగావరంగల్ జిల్లా లోని ఖిలా వరంగల్ ప్రాంతంలోని శివనగర్ 80 ఫీట్ల రోడ్డులో దెబ్బతిన్న నాలా కల్వర్ట్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల వల్ల దెబ్బతిన్న మౌలిక వసతులను త్వరితగతిన పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రెయినేజ్ వ్యవస్థలో లోపాలు లేకుండా, వర్షపు నీరు సులభంగా పారే విధంగా తగిన శాశ్వత చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మరలా తలెత్తకుండా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో జాగ్మతి పోలీస్ కళాజాత

**పోలీసు కళాబృందంచే కళాశాలలో అవగాహన కార్యక్రమం**



**వరంగల్ సిటీ, నవంబర్ 03(ప్రజాజ్యోతి):**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సీఐ బొల్లం రమేష్, ఎస్ఐ ఎల్ నరేష్ ల ఆధ్వర్యంలో రంగశాయిపేట బైపాస్ రోడ్డులోని వరంగల్ తూర్పు డిగ్రీ మహిళా కళాశాలలో సోమవారం జాగృతి పోలీస్ కళాబృందం వారిచే విద్యార్థినులకు పాటల రూపంలో అవగాహన కల్పించారు. పాటలు, పద్యాలు, నాటకాల రూపంలో విద్యార్థులకు పలు రకాల అంశాలపై అవగాహన ఏర్పరిచారు. సైబర్ నేరాలకు గురయినప్పుడు ఎలా స్పందించాలి, వివాదాలు తగాదాలు తలెత్తినప్పుడు, గృహహింస, ఆన్లైన్ మోసాలు, డయల్ 100, 1930 మరియు రోడ్డు ప్రమాదాలకు పాల్పడినప్పుడు108, ఆకతాయిల వేదింపులకు షీటీమ్ నంబర్లకు వెంటనే ఫోన్ చేయాలని, ఆ నంబర్లను విద్యార్థుల మనసులో ఇమిడిపోయే విధంగా అనేకసార్లు విద్యార్థులతో పలికించారు. సీఐ బొల్లం రమేష్ మాట్లాడుతూ అనేక అంశాలపై అవగాహన కలిగించారు. ఇలాంటి సందర్భాలలో ఫోన్ కాల్ వచ్చిన వెంటనే స్పందించి పోలీస్ శాఖ వారు తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ప్రమాదాలు జరిగిన తర్వాత కాకుండా ముందే జాగ్రత్త వహించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలు డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి స్రవంతి అన్నారు. ఈ కళాశాల అధ్యాపక బృందం, బ్లూ కోట్ కానిస్టేబుల్ ఆఫీసర్ గంగుల శ్రీనివాస్,కళా బృందం ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు, హెడ్ కానిస్టేబుల్స్, విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పిసి పూల్ సింగ్, హోమ్ గార్డ్స్, కాలేజ్ స్టూడెంట్స్ సుమారు 100 మంది పాల్గొన్నారు.

## 50ఏండ్ల తరువాత ఒక్కటైన విద్యార్థులు

**- ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**

**- 60 పదుల వయసులో నెమరు వేసుకున్న పాత జ్ఞాపకాలు, తీపి గుర్తులు**

**స్టేషన్ ఘనపూర్, నవంబర్ 03(ప్రజాజ్యోతి):**
పాఠశాల విద్యాభ్యాసం పూర్తయి 50 వసంతాల గడచిన తర్వాత మళ్ళీ ఆ నాటి విద్యార్థులు ఒక్కటై పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం ఇప్పగూడెం గ్రామం కు చెందిన 1974 నుంచి 1978 వరకు విద్యనిభ్యసించిన పూర్వ విద్యార్థులు సుమారు 200 మంది పాల్గొని 50 వసంతాల సమ్మేళనం విజయవంతం చేశారు. ఆదివారం హైదరాబాదులోని ఉప్పల్ ఎస్వీఎం ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేశారు. నాటి విద్యార్థుల్లో ఎందరో మహానుభావులు, వివిధ రంగాలలో స్థిరపడ్డ వారు, ఇంజనీరింగ్, డాక్టర్స్, టీచర్స్, అడ్వకేట్స్, వ్యాపార వాణిజ్య రంగాలలో స్థిరపడి ఉండి నేడు ఒక్కటై చిన్ననాటి జ్ఞాపకాలను, అనుభూతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. అందర్నీ ఒక్క తాటిపైకి తీసుకొని వచ్చేందుకు నిర్వాహకులు కొల్లూరు కృష్ణమూర్తి, మెజీషియన్ జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి నరసింహారెడ్డి, మంతెన యాకయ్య, ఆకుల రవీందర్ తదితరులు రెండు నెలల నుండి విశేష కృషిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 200 మంది పూర్వ విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య 50 వసంతాల వేడుకలను ఆటపాటల మధ్య ఘనంగా నిర్వహించుకుని ఒకరి భావాలు మరొకరు నెమరు వేసుకొని బాధాతప్త హృదయంతో ఎవరి స్వస్థలంకు వారు చేరుకున్నారు.



## కొడకండ్ల, పాలకుర్తి మండలం లో కలెక్టర్ పర్యటన

**-దెబ్బతిన్న ప్రతి పంటను సర్వే చేయాలిలి-పక్కగా పంట నష్టం నమోదు రైతులు అధైర్య పడొద్దు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి) :**
మొంథా తుఫాన్ వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకి దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. కొడకండ్ల మండలం నర్సింగ పురం, ఏడు నూతల, పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో దెబ్బతిన్న వరి, పత్తి, టమాట పంటలను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ఆదుకునేలా క్షేత్రస్థాయిలో అధికారులు పని చేయాలన్నారు. వర్షాలకు దెబ్బ తిన్న పంటలను రైతు భరోసా అప్ ద్వారా పంట నష్ట నమోదు ను పక్కాగా చేయాలన్నారు. వీలైనంత త్వరగా పంట నష్టం నమోదు పూర్తి కావలన్నారు. మళ్ళీ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు కోత కి వచ్చిన దాన్యాన్ని త్వరగా కొనుగోలు కేంద్రాలకి తరలించాలన్నారు. పూర్తిగా తడిచి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు కాకుండా నేరుగా బాయిల్డ్ మిల్లుకు తరలించాలని, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నర్సింగపురం గ్రామం లోని తిరుమల రైస్ మిల్లును కలెక్టర్ సందర్శించి, ఎటువంటి తరుగు,కోత లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైస్ మిల్లు నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. చివరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి తేమ వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి ట్యాగ్ చేసిన రైస్ మిల్ లకు తరలించాలని, ప్రతీ కేంద్రంలో సరిపడా టార్పాలిన్ లను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నాం

## అతి ప్లాస్టిక్ వినియోగంపై ఆవేదన వ్యక్తం చేసిన ఎంపీడీవో

**. ఖానాపూర్ మండల కేంద్రంలో డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, అంగన్వాడి కేంద్రాల పరిశీలన**





**ఖానాపూర్ 03 (ప్రజా జ్యోతి):**
ఖానాపూర్ మండల కేంద్రంలో సోమవారం డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, అంగన్వాడి కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత పరిశీలించారు. స్థానిక పంచాయతీ డంపింగ్ యార్డ్ వద్ద సేకరించిన వ్యర్థాలలో, అతిగా ప్లాస్టిక్ పేరుకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టారీతిలో ప్లాస్టిక్ వినియోగించి, బాధ్యతరాహిత్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను పడేసే వారిపై జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పౌరులు ప్రతి ఒక్కరు సమాజ హితం కోసం పాటుపడాలని, కొన్ని వేల సంవత్సరాలు అయినప్పటికీ భూమిలో కలిసిపోని ప్లాస్టిక్ నివారించడానికి ప్రతి ఒక్కరు దృష్టి పెట్టనన్నారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి పౌష్టిక ఆహారం, నిర్వాణ లోపాలపై టీచర్, ఆయాలకు ఆమె పలు సూచన చేశారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి సుప్రజ తో పాటు కలిసి నూతన ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలి**

**జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న**



**పాలకుర్తి నవంబర్03/ ప్రజా జ్యోతి/**
కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న తెలిపారు.సోమవారం నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు సమావేశం నిర్వహించారు. అనంతరం సోమన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కులను హరిస్తుందని, కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి రానున్న రోజుల్లో సిఐటియు ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణం గా కార్మికులకు కనిస వేతనాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ను కార్మికులకు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని. రానున్న రోజుల్లో అన్ని రంగాల కార్మికులందరూ భాగ్య సామ్యం కావాలని ఈనెల 7న జిల్లా కేంద్రంలో సిఐటియు నాలుగవ జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి కుమార్, జి పరశురాములు, ఉప్పలయ్య, కరీం, యాదగిరి, సమ్మయ్య, సారయ్య, సందీప్, పుల్లయ్య, అబ్బాస్, రాజు, సోమయ్య,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరం లో జిల్లా కలెక్టర్ దివాకర అర్జీ దారుల నుండి దరఖాస్తులుస్వీకరించారు.నేటిప్రజావాణికార్యక్రమంలో46దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13,భూ సమస్యలు 08,పెన్షన్ 05, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు స్వీకరించారు. వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ



వెంకటేష్,వివిధ జిల్లా స్థాయి అధికారులు,కలెక్టరేట్ పరిపాలన అధికారి,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలోని స్థానిక సమస్యలపై బీజేపీ ధీక్ష -జయప్రదం చేయాలి

**భారతీయ జనతాపార్టీ**

**పాలకుర్తి నవంబర్ 03/ ప్రజా జ్యోతి/**
గ్రామాలలో ఉన్న స్థానిక సమస్యలపై బిజెపి దీక్షను జయప్రదం చేయాలని సోమవారం మండల కేంద్రంలో బిజెపి కార్యవర్గ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు మారం రవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు పాలన వైఫల్యంతో కేంద్ర నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధికుంటుబడిప్రజలునిత్యంసమస్యలతో బాధపడుతున్నారని సాధ్యం కానీ హామీలు ఇచ్చి అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు.అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్ళు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయా రని, ప్రభుత్వం వెంటనే అధికారులను క్షేత్ర స్థాయి కి పంపి పంట నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో పర్యటించి రైతుల వివరాలు సేకరించి తక్షణమే నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవా లని, తీవ్రంగా నష్ట పోయిన రైతులకు ఎకరాకు యాబై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ శ్రేణులు తమ తమ



గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకొని బీజేపీ పట్ల సానుకూల దృక్పథం తో ఉండే విధంగా నిరంతరం కృషి చేయాలని తెలిపారు...స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల ఆరో తేదీన బీజేపీ జిల్లా అధ్యక్షులు సొడ రమేష్ నేతృత్వంలో 24గంటల దీక్షను బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్ ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, మండల ఉపాధ్యక్షులు , మామిండ్ల వెంకన్న,పబ్బ సంతోష్, మండల కార్యదర్శి ఈర్ల రాజు, నాయకులు శంకర్ ,కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లడ్ రిలీఫ్ కిట్లు,బ్లాంకెట్స్ అందజేసిన లయన్స్ ఇంటర్నేషనల్

**- ఏజెన్సీ ప్రాంతాలలో సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాం**

**- లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ డిస్టిక్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్,ఉమెన్ ఓరియంటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఫ్లడ్ రిలీఫ్ సర్వీస్ ఆక్టివిటీ ద్వారా గత కొన్ని రోజులుగా అకాల వర్షాల వల్ల నష్టపోయిన నిరుపేద కుటుంబాలకు 13 రకాల వస్తువులతో కూడిన ఒక కిట్ దాదాపు 1500 విలువచేసే కిట్ బ్యాగును ఒక బ్లాంకెట్ ను సుమారు 200 కుటుంబాలకు అందజేశారు. చల్వాయి,గోవిందరావుపేట, పస్రా ఇతర గ్రామాల ప్రజలకు సర్వీస్ ఆక్టివిటీ కింద ఈ కిట్ బ్యాగ్,బ్లాంకెట్ ను లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ డిస్టిక్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య చేతులమీదుగా పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ ఎక్కడో చికాగో పట్టణంలో ప్రారంభమైన లయన్స్ సేవా సంస్థలు నేడు మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో సైతం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుంది అని తెలిపారు.లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ అవసరార్థులను ఆదుకోవడంలో ముందుంటుందని అన్నారు. అకాల వర్షాల వరదల వల్ల ఇబ్బంది పడుతున్న పేద ప్రజలను ఎల్ సిఐఎఫ్ ద్వారా ఈ నిత్యవసర సరుకుల కిట్ ను,బ్లాంకెట్ ను అందజేస్తున్నామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో సేవ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య,ఎస్ విడిజి.పుట్ట హరికిషన్ రెడ్డి,జిల్లా కేబినెట్ సెక్రటరీ ఎల్ఎన్ రేణికుంట్ల ప్రకాష్జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ఎన్.మార్గం ప్రభాకర్,అదనపు క్యాబినెట్ సెక్రటరీ లయన్ దండే ప్రవీణ్ కుమార్,ఆర్ సీఎం.పద్మజ, జడ్ సీ.రంగారావు,జడ్ సీ ఆర్. వనజ,వర్ధన్నపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు, లయన్ సునీల్, ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు, వర్ద్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**- రైతులు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- దళారి వ్యవస్థ నిర్మూలనకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

**- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- డిఆర్డిఏ-డిఆర్డిఓ, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి**



**పర్వతగిరి, నవంబర్ 03(ప్రజాజ్యోతి):**
దళారి వ్యవస్థ నిర్మూలించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంతోనే ప్రభుత్వం అన్ని గ్రామాల్లో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అకాల వర్షాల పట్ల రైతులు ఆందోళన చెందకుండా అప్రమత్తము కావాలని వరంగల్ డిఆర్డిఏ, డిఆర్డిఓ, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో అన్నారం రావూరు కల్లెడ పర్వతగిరి మాల్యా తండా గ్రామాల్లో గ్రామైక్య సంఘాల మహిళల చేత నిర్వహించబడుతున్న ఐకెపి (సెర్ప్) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తాసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ రామిరెడ్డి మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో పడుతున్న వర్షాలకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హార్వెస్టర్ ఉపయోగించినప్పుడు తాలు మట్టి మొదలగునవి రాకుండా ఆర్పిఎం 18, 20 ఉండేలా ప్రతి రైతు చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసిన ధాన్యాన్ని తేమశాతం 17 లోపు ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తద్వారా రైతులకు నిర్వాహకులకు మిల్లర్ల నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండవని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రూర్బన్ ప్రాజెక్టు కింద నిర్మించిన గోదాములను పర్వతగిరి సిబ్బందితో కలిసి డిఆర్డిఓ రాంరెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, సెర్ప్- డిఆర్డిఏ ప్రాజెక్ట్ మేనేజర్ దాసు ఎంపీ ఓ శేషు, ఏవో ప్రశాంత్, ఏపిఎం రాజీర్, కిసాన్ సెల్ జిల్లా నాయకులు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, మండల సమైక్య అధ్యక్ష కోశాధికారులు స్వప్న ఫరీదా బేగం, సెర్ప్ సీసీలు కొమురయ్య సుధాకర్ దేవేంద్ర ఆయా గ్రామాల స్థానిక అధికారులు, సమైక్య సంఘాల వివో ఏలు ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**ఏటూర్ నాగారం ప్రజా జ్యోతి నవంబర్ 03:**
విద్యుత్ సమస్యలు పరిష్కరించాలిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజిత్ కుమార్. గంపల శివకుమార్.మనోజ్ లు సోమవారం ఏ ఈ అశోక్ కు వినతి పత్రం అందచేశారు .పంచాయతీరాజ్ %డ%స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రువర్యులు సీతక్క ఆదేశాల మీరకు సీనియర్ నాయకుల సూచనల తో ఏటూరునాగారం మండలకేంద్రంలోని 1వ, 7వ, 10వ మరియు 11వ 12వ వార్డుల పరిధిలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏ ఇ అశోక్ కి వినతిపత్రం అందించి గ్రామాలలో నెలకొన్న సమస్యలు వివరించడం జరిగింది. సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు రంజిత్ కుమార్, మండలపార్టీ నాయకుడు గంపల శివకుమార్, యూత్ కాంగ్రెస్ నాయకుడు బొదెబోయిన మనోజ్ లు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్03:**
గణపురం పరశురాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చిన్నబోయిన దేవేందర్ శిరీష ఏకైక పుత్రిక ఐరేంద్రి మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బి అర్ ఎస్ గణపురం మండల పార్టీ ప్రసిడెంట్ మోతేకర్ణాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలు సాని లక్ష్మీ నరసింహారావు నాయకులు ఉడుత సాంబయ్య చెన్నబోయిన రాజు ఉడుత ప్రసాద్ ఇట్ట బోయిన బాలరాజు శ్రీరాముల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ల వితరణ

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్03:**
గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నవంబర్ 5వ తేదీన నిర్వహించే కార్తీక దీపోత్సవానికి గణపురం మండల కేంద్రానికి చెందిన కాంబత్తుల ప్రభాకర్ స్వప్న, సతీష్ ఉమా దంపతులు సోమవారం నూనె క్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి నూనె క్యాన్లను అందజేసిన ప్రభాకర్ కుటుంబ సభ్యులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## బాధిత కుటుంబాలకు సిరికొండ పరామర్శ

**టేకుమట్ల నవంబర్ 3 ప్రజాజ్యోతి న్యూస్ :**
టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించినవారు టేకుమట్ల లో మాచర్ల రామయ్య,ఆశీరెడ్డిపల్లి లో శెట్టి శైలజ,గర్మిళ్లపల్లి లో చిలుక ఓదెలు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పేర్మారి నర్సింగరావు తల్లి కౌసల్య మృతి చెందగా సోమవారం ఎమ్మెల్సీ,శాసనమండలి ప్రతిపక్షనేతసిరికొండ మధుసూదనాచారి మృతి చెందిన వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అంతకు ముందు పెద్దంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు కన్నూరి హరికృష్ణ కుమారుడి మొదటి పుట్టిన రోజువేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించాడు. వారివెంట బీఆర్ఎస్ కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, బీఆర్ఎస్ పార్టీ%అ% ఉపాధ్యాక్షుడు బొడ్డు సదానందం,ఆరోజు వరదచారి,బొల్లు రమణారెడ్డి, సమ్మిరెడ్డి,పొన్నం చంద్రయ్య,చిటికెల సంతోష్ రెడ్డి,సర్వర్, బందెల శ్రీను,మచ్చ రాజయ్య,లక్ష్మణ్ రావు,శాస్త్రాల తిరుపతి,ఎలుకటి రాజయ్య,బండి ప్రసాద్,సురేష్,జక్కుల కిరణ్,నిమ్మల స్వామి, ఎల్లస్వామి,ప్రభాకర్, గట్టు రవి,తదిరులు పాల్గొన్నారు.



# తరిగొప్పుల గౌడ సంఘంకొత్త కమిటీ ఏకగ్రీవం


అధ్యక్షుడు
బత్తిని సురేందర్


ప్రధాన కార్యదర్శి
నాగపురి సతీష్


ఉపాధ్యక్షులు
బుర్రగోని మహేందర్

**తరిగొప్పుల నవంబర్ 3 ప్రజాజ్యోతి :**
తరిగొప్పుల మండల గౌడ సంఘం నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా బత్తిని సురేందర్, ప్రధాన కార్యదర్శిగా నాగపురి సతీష్, గౌరవ అధ్యక్షులుగా తాళ్లపల్లి పోశయ్య ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా బుర్రగోని మహేందర్, జొన్నగోని యాదగిరి, మూల రమేష్, వంగ రామరాజు బాధ్యతలు స్వీకరించారు. అలాగే సహాయ కార్యదర్శులుగా తాళ్లపల్లి అశోక్, జాగీరు మల్లేశం, నల్లగొప్పుల మల్లయ్యలను కమిటీ ఎన్నుకుంది. ఈ సందర్భం మండల అధ్యక్షులు బత్తిని సురేందర్ మాట్లాడుతూ"తరిగొప్పుల గౌడ సంఘం ఎప్పటినుంచో శ్రమ, సత్యనిష్ఠ, సేవా భావం కి నిలువెత్తు నిదర్శనం. ఈరోజు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం మన గౌడ సమాజం ఏకతాటిపై నిలబడినదానికి చిహ్నం. సంఘం గౌరవం పెంచడమే కాక, ప్రతి గ్రామం%–%ప్రతి కుటుంబం అభివృద్ధి కోసం కృషి చేస్తాం. ఐక్యతే మా బలం%ొ% సేవే మా ధ్యేయం." అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ భీమయ్య, టీసీఎస్ అధ్యక్షులు నాగపురి భాస్కర్, జాగీర్ పెద్దరాజు, బైరగోని రాజు, నాగపురి సాయిలు, వంగ రామరాజు, మూల రమేష్, తాళ్లపల్లి అశోక్, కొయ్యడ రాజు, తీగల లింగం, నల్లగోపుల మల్లేశం, బొమ్మన యాదగిరి, బొమ్మెన రాములు తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం

- అందుకు తగ్గ ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి శివ నగర్, చిన్న వడ్డేపల్లి, రామన్న పేట ప్రాంతాల్లో పరిశీలన



**వరంగల్ సిటీ, నవంబర్ 03(ప్రజాజ్యోతి):**
చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో గల మత్తడి ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ పరిధి లోని శివ నగర్, పల్లవి హాస్పిటల్ ప్రాంతం, చిన్న వడ్డేపల్లి చెరువు, రామన్న పేట గాంధీ బొమ్మ ప్రాంతంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్వరంగల్ శివనగర్ ప్రాంతంలో పర్యటించి ఇక్కడ నిర్మించిన డక్ట్ ను పరిశీలించి మాట్లాడుతూ భారీ వర్షం వల్ల వరద నీరు గమనాన్ని మార్చుకొని( డైవర్ట్ అయి) కాలనీలోకి చేరడం జరిగిందని, అసంపూర్తిగా ఉన్న డక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేసి నీటిని డక్ట్ లోకి పంపించాలని అధికారులకు సూచించారు. చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో పర్యటించి మాట్లాడుతూ చెరువు యొక్క నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందని ఈ పరిస్థితిని నివారించేందుకు ఏలాంటి చర్యలు తీసుకోవాలో ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు వాస్తవ సమాచారాన్ని తెలియజేస్తూ చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో వరద నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో మత్తడి వైపు కాకుండా వేరే ప్రాంతంలో అధికారులు ఎల్ బి నగర్ ప్రాంతం ఒక ప్రత్యేక మార్గాన్ని( తూము) ఏర్పాటు చేశారని దీనివల్ల భారీ వర్షం నమోదు అయ్యే క్రమంలో సమీపంలో ఉన్న కాలనీ లతో ముంపుకు గురి అవుతున్నాయని ఇట్టి చర్యను అరికట్టడానికి మేయర్ కమిషనర్లు అధికారులతో చర్చించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ఇట్టి పరిస్థితి నివారణ కోసం పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి అధికారులతో సమావేశమై చర్చించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉందని చిన్న వడ్డేపల్లి చెరువు మత్తడి వద్ద (సి కె ఎం సమీపం లో)బ్రిడ్జి పునర్నిర్మించడం తో పాటు వెడల్పు (విస్తరణ) చేయాల్సిన అవసరం ఉంటుందని, ఇందుకోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ ప్రాంతంలో కొన్ని డ్రైన్ లు పొంగి రోడ్లమీద మురికి నీరు ప్రవహిస్తుందని ఏ ప్రాంతాలలో ఈ పరిస్థితిలు ఉన్నాయో గుర్తించి సమగ్ర సమాచారాన్ని అందజేయాలని, ముంపు ప్రాంతాల్లో శానిటేషన్ పనులను నిర్వహించాలని సిఎంహెచ్ఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా వరదల వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయం అందించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నీట మునిగిన గృహాలు, ఆస్తి నష్టం వివరాలను న్యూమరేటర్లు నమోదు చేస్తున్న విధానాన్ని మేయర్ పరిశీలించారు. నష్టపరిహారం ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ సంతోష్ బాబు ఇరిగేషన్ ఈ ఈ కిరణ్ ఏ సి పి ప్రశాంత్ ఇరిగేషన్ డి ఈ హర్షవర్ధన్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, మాజీ కార్పొరేటర్ శామంతుల ఉష శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యాల కొరకు వినతి పత్రాన్ని అందజేసిన బీజేపీ నాయకులు




**మహాముత్తారం,నవంబర్ 3. ప్రజాజ్యోతి:**
మండలంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ సోమవారం భూపాలపల్లి డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మోడల్ స్కూల్ హాస్టల్ నిర్మాణం కాకపోవడంతో విద్యార్థులు రోజు ఇంటినుండి రాకపోకలు సాగించడానికి సరియైన బస్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు. పోలారం, ములుగుపల్లి,స్థంభంపల్లి, వజీనపల్లి మీదుగా విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సింగారం నుండి బోర్లగూడెం, స్థంభంపల్లి,రేగులగూడెం, పెగడపల్లి ద్వారా విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉండడం వల్ల అదే రహదారి గుండా మహాముత్తారం మండలం కేంద్రముకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ కార్యదర్శి బానోత్ సిల్వ రాజ్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు దామారాంపల్లి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోతులనడుమ గ్రామంలో అక్రమ ఇసుక-మట్టి రవాణా దందాలు

### ఆర్టిఐ సాధన కమిటీ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల సతీష్ కుమార్

**ఎల్కతుర్తి నవంబర్ 03 (ప్రజా జ్యోతి):** వ్యవసాయ ట్రాక్టర్లతో అక్రమ రవాణా %-% తహశీల్దారు అనుమతులపై ఆరోపణలుఎల్కతుర్తి మండలం పరిధిలోని కోతులనడుమగ్రామంలోవ్యవసాయట్రాక్టర్లనుఉపయోగించిఅక్రవ ం ఇసుక,మట్టి రవాణా జరుగుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామస్థుల వివరాల ప్రకారం, తహశీల్దారు మరియు గ్రామ కార్యదర్శి అనుమతులతోనే కొంతమంది వ్యక్తులు వ్యవసాయ ట్రాక్టర్లను ఉపయోగించి ఇసుక%-%మట్టి దందాలకు పాల్పడుతున్నట్లు సమాచారం.సాధారణంగా వ్యవసాయ ట్రాక్టర్లు దున్నడం, డిస్కింగ్, నాటడం వంటి వ్యవసాయ పనులకే పరిమితం చేయాలి. ఇటుకలు, ఇసుక, మట్టి రవాణా వంటి వ్యవసాయేతర ప్రయోజనాల కోసం ట్రాక్టర్ల




వినియోగం చట్టవిరుద్ధం. అయితే, కోతులనడుమ గ్రామంలో రాత్రి వేళల్లో జెసిబీలు, ట్రాక్టర్లతో వాగు నుండి మట్టి తరలింపు జరుగుతోందని స్థానికులు వెల్లడించారు. ఈ ఘటనను గుర్తించిన కొందరు గ్రామస్తులు 100 నంబరుకు ఫిర్యాదు చేసినా పోలీస్ సిబ్బంది స్పందించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# జాతీయ స్థాయిలో కొత్తపల్లి కీర్తి - మండల సురేందర్ కు జాతీయ అవార్డు

**భీమదేవరపల్లి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి) :** భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 12, 13 తేదీలలో న్యూ ఢిల్లీలో జరగనున్న 41వ, జాతీయ సదస్సులో తెలంగాణకు గౌరవం దక్కింది. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సామాజిక వేత్త, బీసీ ఉద్యమ నాయకుడు మండల సురేందర్ పద్మశాలికి మహాత్మా జ్యోతి బా పులే నేషనల్ ఫెలోషిప్ అవార్డు%-%2025 కు ఎంపిక చేసినట్లు అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. సుమనాక్షర్ న్యూడిల్లీలో ప్రకటించారు. డిసెంబర్ 12 న, న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా మండల సురేందర్ స్పందిస్తూ, నన్ను ఈ జాతీయ అవార్డు కోసం ఎంపిక చేసినందుకు భారతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, దక్షిణ రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జితేందర్ మనుకి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందని,





BHARATIYA DALIT SAHITYA AKADEMI

MAHATMA JYOTIBA FULE NATIONAL FELLOWSHIP AWARD - 2025

Mandala Surender
Social Activist
Kothapally (v)
Bheemadevarapally (m)
Hanumakonda- TG

బహుజన సమాజ హక్కుల కోసం, సామాజిక అంతరాలను తొలగించే దిశగా ఉద్యమాలను మరింత బలంగా కొనసాగిస్తానని అని అన్నారు. అలాగే తన సేవలను గుర్తించి, ప్రోత్సహించిన చిప్ప వెంకటేశ్వర్లు నేతకు కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మల్లారెడ్డిపల్లిలో అగ్ని ప్రమాదం నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**హసన్‌పర్తి, నవంబర్3 (ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూపాక కుమార్‌స్వామి అనే నిరుపేద వ్యక్తి ట్రాక్టర్ నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఆయన భార్య కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో అనుకోకుండా జరిగిన షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో కొంత నగదు, విలువైన వస్తువులు పూర్తిగా కాలి బూడిదైపోయాయి.ఈ విషయం తెలుసుకున్న హసన్‌పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగిళ్లపల్లి తిరుపతి, మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కేతపాక సునీత, గ్రామ మాజీ ఉపసర్పంచ్ యుగంధర్ యాదవ్, సీనియర్ నాయకులు గుండ ప్రభాకర్, యువనేత పిట్ట యుగేందర్, యువజన అధ్యక్షుడు పంజాల రాకేష్ తదితరులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ, “ఇట్టి దురదృష్టకర ఘటన గురించి ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజుకి వివరించాం. ఆ కుటుంబానికి ప్రభుత్వం తరఫున అండగా నిలుస్తూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయనకు వినతి అందించాం” అని తెలిపారు.

# శ్రీ చైతన్య లక్కీడ్రా లో విజేతగా జీ.వర్షిణి

### -ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని

**ధర్మారం,నవంబర్ 3(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని జీ.వర్షిణి కరీంనగర్ శ్రీ చైతన్య విద్య సంస్థలు నిర్వహించిన లక్కీ డ్రా లో విజేతగా నిలిచి స్మార్ట్ టీవీ బహుమతి అందుకుంది.ప్రతి సంవత్సరం శ్రీచైతన్య ఐఐటి,నీట్ అకాడమీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తారు. ఈ సంవత్సరం టాలెంట్ టెస్ట్ కు 12,519 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. ఈ టెస్ట్ ను 2తేదీ ఆదివారం రోజున నిర్వహించారు. పరీక్ష పై అత్యంత ఆసక్తిని కనబరిచి ఉత్సాహంగా అత్యధిక సంఖ్యలో పాల్గొ న్న విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత రమేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐఐటి,జేఈఈ, మెయిన్స్,నీట్,ఎప్ సెట్ శిక్షణతో కూడిన ఇంటర్మీడియట్ లో రాయితీలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తారు.టాలెంట్ పరీక్షకు హాజరైన విద్యార్థుల పేర్ల తో ఆ విద్యాసంస్థ లక్కీ డ్రా నిర్వహించింది.ఈ లక్కీ డ్రా లో ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న జీ. వర్షిణి ప్రథమ విజేతగా నిలిచింది.ఆమెకు ఈ లక్కీ డ్రా లో విలువైన ఎల్ఈడి టీవీని గెలుచుకున్నట్లు ప్రకటించి,బహుమతిని విద్యార్థిని వర్షిణి కి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి,డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి,డీన్ జగన్మోహన్ రెడ్డి, మునీందర్ అందజేశారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

### రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి

### నవంబర్ 20 నాటికి చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి






**హనుమకొండ 03 నవంబర్ (ప్రజాజ్యోతి) :**వాకాటి శ్రీహరి మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పాల్గొన్నారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ....122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్య కారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు.రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజ కీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామని స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చి చేపలు పంపిణీ ప్రారంభానికి ఈ వారంలో ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు.

# మోంత తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సత్య శారద**

**రాయపర్తి నవంబర్ 3 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోనీ తుఫాన్ ప్రభావిత గ్రామాలలో దెబ్బతిన్న పంటల నష్టాన్ని అధికారులతో కలిసి సోమవారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారద . మండలంలో ఇటీవల మోంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలు, నష్టం వాటిల్లిన ప్రాంతాలలో పర్యటించి తుఫాను దాటికిదెబ్బతిన్న రైతులపంటపొలాలనుపరిశీలించారు,అనంతరం రైతులతోమాట్లాడిపంటనష్టాన్నిరైతులనుఅడిగితెలుసుకున్నారూ.అనంతరం రైతులతో మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల దెబ్బతిన్న పంటల నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని రైతులుఆందోళనచెందవలసిన అవసరం లేదని అన్నారు.ప్రభుత్వ నిబంధన ప్రకారం 17% తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు,తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు.కలెక్టర్ డాక్టర్ సత్య శారదా గారి వెంట ఈ కార్యక్రమంలోడి ఆర్ డి ఓ రా%శీ%రెడ్డి,మండల తహసిల్దార్ శ్రీనివాస్ వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం అధికారులు



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుఈదులకంటి రవీందర్ రెడ్డ తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ మండల మహిళా నాయకురాలు కాంచనపల్లి వనజరాణి కొండూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గిరగాని రాజు మరియు స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ సత్య శారద**

**రాయపర్తి నవంబరు 3 ప్రజా జ్యోతిః** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకుని లబ్ది పొందాలని సూచించారు. సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని రాగానే ,ప్యాడీ క్లీనర్ ద్వారా ధాన్యాన్ని శుభ్రం చేయాలని,చెత్తాచెదారం లేకుండాచూడాలని అన్నారు. మండలంలోనీతిరుమలయపల్లి, కొండూరు, జింకురాం తండా, ఎర్రకుంట తండా గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఉకలు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండూరులో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులతో కలిసి సందర్శించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి రైతు మద్దతు ధరను పొందాలంటే కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యాన్ని తీసుకొని రాగానే ప్యాడీ క్లీనర్ ద్వారా ధాన్యాన్ని మట్టి పెళ్లలు, తాలు లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేయించుకోవాలన్నారు. వరి ధాన్యాన్ని ఆరబోసి 17% లోపు మాయిశ్చర్ ఉండేలా చూసుకొని ధాన్యం కాంటాలను పెట్టుకోవాలన్నారు. ఆరిన ధాన్యం క్వింటాలుకు సన్న ధాన్యానికి 2389 రూపాయలు మద్దతు ధర సెకండ్ గ్రేడ్ రకానికి రెండు వేల 2369 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇది



కాక బోనస్ రూపాయలు క్వింటల్కు500 ఇస్తారని తెలిపారు. తడిసిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు ఇబ్బందులు పడవలసిన అవసరం లేదని అన్నారు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని అన్నారు. అనంతరం మండలంలో గత మూడు నాలుగు రోజుల క్రితం మోంథా తుఫాన్ దాటికి దెబ్బతిన్న పంటలను అధికారులతో కలిసి పరిశీలించారు. పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని దీని నిమిత్తమే అధికారులు మండలంలో సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. కాల వర్షానికి దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఓ రామ్ రెడ్డి, డీఏవో అనురాధ, తాసిల్దార్ శ్రీనివాస్, ఏవో వీరభద్రం, ఏపిఎం రవీందర్, సిసి పావని, వి వో ఏ స్వరూప ,రమ్య ,పద్మ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయకు, చెవ్వ కాశీ నాదం, చిర్ర మల్లయ్య, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.క్రదితరులు పాల్గొన్నారు.

# బిసీ జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్03:** గణపురం మండల కేంద్రంలో బీసీ జేఏసీ మండల చైర్మన్ బత్తిని శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో గణపురం తాసిల్దార్ మధుర కవి సత్యనారాయణ గారికి 42% బీసీ రిజర్వేషన్ కల్పించాలని బీసీ రిజర్వేషన్ ని తొమ్మిదవ షెడ్యూల్లో రాజ్యాంగబద్ధంగా పొందుపరిస్తే విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో సంపూర్ణ న్యాయం జరుగుతుందని వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లాకు కో కన్వీనర్ పోతర్ల




మల్లికార్జున్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ డిఎస్పి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి బీసీ జెఏసి వర్కింగ్ చైర్మన్ పెంచల రవీందర్ పటేల్ మండల నాయకుడు దూడపాక దుర్గయ్య మండల కో కన్వీనర్ కందుకూరి బ్రహ్మచారి మార్క కుమార్ చెల్పూరు మాజీ ఎంపీటీసీ భైరగాని తిరుపతి డి.ఎస్.పి మండల అధ్యక్షులు కుర్రి స్వామినాథన్ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎండి సైదులు భాష వల్లాది రఘుపతి బీసీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# నూతన ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట నవంబర్ 3(ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలానికిబాధ్యతలు తీసుకున్న ఎంపీడీవో శివానంద్ ని చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈరోజు ఎంపిడివో కార్యాలయంలో ఆయనను కలిసి షాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ..ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కుమార్ నాయకులు కందిక సునీల్ కుమార్ జంగిలి సంపత్ ఈసంపల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఘనంగా కార్తీక సోమవార పూజలు

-రుద్రాభిషేకంలో పాల్గొన్న భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు దంపతులు
-స్వామివారికి పట్టు వస్త్రాలను అందజేసిన భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ గౌడ్
-రెండవ సోమవారం ఆలయంలో భక్తుల సందడి
-దీప దానాలు చేసి పూజలు నిర్వహించిన మహిళలు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్03:** కార్తీక మాసోత్సవాల్లో భాగంగా



రెండవ సోమవారం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ లో ఘనంగా స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డిఎస్పి అవిరేని సంపత్ రావు, విజయ దంపతులు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మీ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. సోమవారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని దీప దానాలు చేశారు. నాగేంద్రుని వద్ద ఉసిరి ,మారేడు మేడి తెల్లజిల్లేడు రావి చెట్ల వద్ద ఉసిరికాయలతో దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాలు అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

